క్లుప్తంగా

విరాళాల సేకరణ



పాన్‌గల్: మండల కేంద్రంలో రామాంజనేయ ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా బుధవారం ఆలయకమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ మా మిళ్ళపల్లి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, నవీన్ రెడ్డి, సీతారాములు, కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు

వనపర్తి రూరల్: తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా శిక్షణ తరగతులు బుధవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి అజయ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, మాజీ జిల్లా అధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దేవన్న, మహబూబ్‌పాష, ప్రసాద్, రాజు, పోలన్న పాల్గొన్నారు.

సీజేఐపై దాడి హేయమైన చర్య



మదనాపురం: ప్రజాస్వామ్య భారత దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు అన్నారు. బుధవారం మండల కమిటీ ఆధ్వర్యంలో సీజేఐపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మొగిలి, వెంకటేష్, చెన్నయ్య పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఖిల్లాఘనపురం: కేంద్రప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎఫ్ఐసీ కౌన్సిలర్ సురేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో గ్రామీణ బ్యాంక్ వెల్కిచెర్ల ఇన్సూరెన్స్‌లు, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మేనేజర్ భాస్కర్‌తో కలిసి మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

వనపర్తి రూరల్: వ్యవసాయ మార్కెట్ యార్డులో చాటకూలి కార్మికురాలిగా పనిచేస్తున్న ఆమెకు బైక్ ఢీ కొనడంతో తీవ్రగాయాలైన సంఘటన బుధవారం సాయంత్రం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల శివారులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చాటకూలిగా పని చేస్తున్న భాగ్యమ్మ పని ముగించుకొని సాయంత్రం ఇంటికి వెళ్లడానికి మార్కెట్ యార్డు ముందు రోడ్డుపై నిలమడగా బైక్ వస్తున్న వ్యక్తి అతివేగంగా వచ్చి ఆమెను ఢీ కొట్టడంతో ఆమెకు తీవ్రగాయలైయాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు.

విద్యార్థుల అదృశ్యం

వనపర్తి రూరల్: వనపర్తి పట్టణంలో ఇద్దరు విద్యార్థులకు కనిపించడం లేదని బుధవారం వారి కుటుంబసభ్యులు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ హరిప్రసాద్ కథనం మేరకు వనపర్తి పట్టణంలోని రాయిగడ్డ కాలనీకి చెందిన ఎండీ అమీర్ పాన్‌గల్ రోడ్డులోని మదర్సాలో ఉంటున్నాడు. అతను ఈ నెల 13న మదర్సా నుంచి ఇంటికి రావడంతో తండ్రి మందలించడంతో మనస్తాపం చెందిన అమీర్ ఈ నెల 13న ఇంటి నుంచి వెళ్లి పోయాడు. వెళ్లిన అతను మళ్లీ ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని తండ్రి గౌస్ బుధవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు అతని ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేశామని ఎస్ఐ తెలిపారు. అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన పోతులపాడు సంజీవ్ పట్టణంలోని రావూస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి ఈ నెల 10న మధ్యాహ్నం కాలేజి నుంచి చెప్పకుండా వెళ్లిపోయాడు. అతను మళ్లీ కాలేజికి రాకపోవడంతో తండ్రికి స్వాములుకు విషయం చెప్పడంతో అతను బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

డీసీసీ అధ్యక్ష పదవికి ఎన్.జే.బోయేజ్ దరఖాస్తు

కొత్తకోట రూరల్: జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి తనను నియమించాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎన్.జే.బోయేజ్ పార్టీ పరిశీలకుడు, పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి, సంధ్యారెడ్డి, ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌ను కలిసి బుధవారం దరఖాస్తును అందజేశారు.

అధ్వాన రహదారితో అవస్థలు



పాలమూరు- రంగారెడ్డి పెద్దకాల్వ పక్కన ఉన్న మట్టిరోడ్డు (ఫైల్)

- పాలమూరు-రంగారెడ్డి కాల్వ పక్కన పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని అధికారులు
- అప్రమత్తంగా వెళ్లాలి

గోపాల్‌పేట: రేవల్లి మండలకేంద్రానికి సమీపంలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి పెద్దకాల్వ పక్క నుంచి వెళ్లే దారి ప్రమాదకరంగా మారింది. కాల్వ లోతు ఎక్కువగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం అవుతుందోనని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రేవల్లి నుంచి శానాయిపల్లి వెళ్లే దారిలో పాలమూరు-రంగారెడ్డి పెద్దకాల్వ ఉంది. రోడ్డుకు కాల్వ మధ్యలో కేవలం మూడు ఫీట్లకు మించి స్థలం లేదు. దీంతో ఏదైనా వాహనం చిన్నగుంతలో నుంచి వెళ్లి అదుపుతప్పి కాల్వలో పడిందంటే వాహనం నుజ్జునుజ్జు కావడంతో పాటు ప్రాణాలు కోల్పోయే అవకాశాలు ఉంది. అధికారులు స్పందించి వెంటనే కాల్వవెంట సూచికబోర్డులు ఇతర జాగ్రత్తలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఏదుల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. కాల్వనిర్మాణంలో భాగంగా పాత బండరావిపాకుల గ్రామం నుంచి రేవల్లి శివారు నుంచి శానాయిపల్లి వైపు కాల్వ నిర్మాణం చేపట్టారు. కాల్వ నిర్మాణం ప్రారంభం నుంచి ఇప్పటివరకు రోడ్డుకు కాల్వకు మధ్య ప్రమాదాల నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదు. సుమారు రెండుమూడేళ్ల క్రితం కాల్వ పక్కనే ట్రాక్టరు నిలిపి బెండడి చిన్నరాళ్లు నింపుతుండగా ట్రాక్టర్ వెనకాల వచ్చి ఓ బాలుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ట్రాక్టర్ అలాగే మరో రెండుఫీట్లు వెనకాలకు వెళ్లి ఉంటే పెద్దకాల్వలో పడి పెద్ద ప్రమాదం జరిగేది. కాల్వ పక్క నుంచి ఉన్న రోడ్డు గుంతలమయంగా ఉండటంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. రాత్రి సమయంలో ఈ రోడ్డులో వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. కాల్వవెంట ఉన్న రోడ్డుకు సూచికబోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రేడియం స్టిక్కర్స్, ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి



పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన పెద్దకాల్వ పక్కనుంచి వెళ్లాలంటే చాలా భయంగా ఉంటోంది. ప్రతిరోజూ వందల వాహనాలు రేవల్లి నుంచి శానాయిపల్లి వైపు, కాల్వపక్కనుంచి వెళ్తుంటారు. ఏ చిన్నపొరపాటు జరిగినా మనుషులు ప్రాణాలతో ఉండరు. త్వరితగతిన అధికారులు వెంటనే సూచికబోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

– శ్రీనివాసులు, రేవల్లి గ్రామం

జాగ్రత్తలు పాటించాలి

రేవల్లి శివారు నుంచి శానాయిపల్లి వైపు వెళ్లే రోడ్డు గుంతలు, ప్రమాదకరంగా ఉన్నమాట వాస్తవమే ఈ రోడ్డుపై చాలా జాగ్రత్తగా వెళ్లాలని ఎప్పటికప్పుడు వాహనదారులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ రోడ్డులో వాహనదారులు నిదానంగా వెళ్లాలి. ట్రాఫిక్‌రూల్స్ కూడా తప్పనిసరిగా పాటించాలి.

–రజిత, ఎస్ఐ, రేవల్లి మండలం

ప్రథమ చికిత్స కేంద్రాలు సీజ్



ప్రథమచికిత్స కేంద్రాన్ని సీజ్ చేసిన దృశ్యం

గోపాల్‌పేట: సోమవారం 'సాక్షి' దినపత్రికలో 'రోడ్డుపక్కన సిరంజీలు' అనే కథనం ప్రచురితమైంది. దీంతో మంగళవారం మండల మెడికల్ ఆఫీసర్ చాంద్‌పాషా సిరంజీలను పరిశీలించి తొలగించిన విషయం తెలిసిందే.. కాగా బుధవారం డీఎంహెచ్ఓ శ్రీనివాసులు మండలకేంద్రానికి చేరుకుని ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న ప్రథమచికిత్స కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రాంచందర్, యాదగిరిలకు సంబంధించిన నాలుగు ప్రథమచికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. ప్రస్తుతానికి వారి దుకాణాలు సీజ్ చేసి హెచ్చరికలు జారీ చేసిన వదిలేస్తున్నామని తెలిపారు. గురువారం ఆర్ఎంపీ డాక్టర్లను పిలిపించి నిబంధనలకు విరుద్ధంగా సూదిమందులు వాడొద్దని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. మరోసారి పునరావృతం అయితే తప్పకుండా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

పాన్‌గల్: బాల్య వివాహాల నిర్మూళనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ గోవింద్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని తెల్లరాళ్ళపల్లి, తెల్లరాళ్ళపల్లితండాల్లో బాలల సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూళన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలు చేసిన ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని, బడి ఈడు కలిగిన పిల్లలను బడిలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నీలమ్మ, కుర్మన్న, ఐసీడీఎస్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

వీపనగండ్ల: బాలల హక్కులను పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీఓ శ్రీనివాసారావు, ఎస్ఐ రాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రాజశేఖర్, రాంబాబు, నరేందర్ పాల్గొన్నారు.

అమరచింత: మండలంలోని ఆయా గ్రామాల్లో బాల్యవివాహాలు కాకుండా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని తహసీల్దార్ రవికుమార్ యాదవ్, ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. తహసీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మానస, ఎంఈఓ భాస్కర్ సింగ్, ఏఎస్ఐ వెంకటయ్య, ఎంపీఓ నరసింహులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నర్మద పాల్గొన్నారు.



వనపర్తిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

వనపర్తి రూరల్: ఐసీడీఎస్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా డీడబ్ల్యూఓ సుధారాణి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రబాబు, ఎస్ఐ జలంధర్‌రెడ్డి, డీసీపీఓ రాంబాబు, ఆర్ఐ మధు, సూపర్‌వైజర్ జ్యోతి, యాదమ్మ, థామస్, లక్ష్మి, రాజశేఖర్ పాల్గొన్నారు. పెబ్బేరు మండలంలోని యాపర్ల గ్రామంలో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఆర్‌డీఎస్) వనపర్తి వారి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు.

ఖిల్లాఘనపురం: బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేయాలని మండల చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి అజీరాబేగం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఈదమ్మ అన్నారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవితేజరెడ్డి, జిల్లాచైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ యూనిట్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌సీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



సీఎస్‌సీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ అధ్యక్షుడు కె.మురళీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో సీఎస్‌సీ మండల నాయకులు, డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు శ్యాం సుందర్‌రెడ్డి, కృష్ణయ్య , రాములు, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, కృష్ణయ్యగౌడ్, ఆగారం ప్రకాష్, సీఈఓ కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రం పరిశీలన

పాన్‌గల్: మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలల్లో విద్యలో డిజిటల్ టెక్నాలజీపై ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా విద్యా శాఖ అధికారులు డీఎస్‌ఓ శ్రీనివాసులు, సీఎంఓ ప్రతాప్‌రెడ్డి సందర్శించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యలో డిజిటల్ టెక్నాలజీ అవగాహనను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎంఈఓ ఆనంద్, కాంప్లెక్స్ హెచ్‌ఎం నాగలీల, ఆర్పీలు ఆనంద్‌గౌడ్, వెంకటేష్, నర్సింహా, శిక్షణలో వీపనగండ్ల, చిన్నంబావి ఉన్నత పాఠశాలల ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సూచనలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి

మత్స్యకారులకు అవగాహన

గోపాల్‌పేట: మత్స్యకారులంతా సంఘంలో సభ్యత్వవ తీసుకోవడంతో పాటు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా తీసుకుని ప్రభుత్వ పరంగా అందే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యకార ఏడీ లక్ష్మప్ప అన్నారు. బుధవారం మత్స్యకారులతో మండల అధ్యక్షుడు బాల్‌రాజు ఆధ్వర్యంలో మత్స్యకారులకు పలు సూచనలు చేశారు. జిల్లా అధికారి వీరేష్, ఉపాధ్యక్షుడు రాములు, కార్యదర్శి చంద్రయ్య, డైరెక్టర్లు వెంకటయ్య, పాల్గొన్నారు.

దాతల తోడ్పాటుతో అభివృద్ధి

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్ళపల్లితండాలోని ప్రాథమిక పాఠశాలను దాతల ఆర్థిక తోడ్పాటుతో అభివృద్ధి చేస్తామని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. బుధవారం పాఠశాలను సందర్శించి 50మంది విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధాయులు నాగమణి, చైతన్య పాల్గొన్నారు.

పంటను సంరక్షించాలి

వీపనగండ్ల: తనకున్న కొద్దిపాటి పొలంలో సాగుచేసిన వరిపంటకు బ్లాస్టింగ్ తెగులు సోకడంతో పంట పాడవుతుందని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన రైతు బొలమోని బొజ్జన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1264 సన్నరకం వడ్లను రెండు ఎకరాల్లో సాగు చేశానని, ఉన్నఫలంగా అగ్గితెగులు సోకడంతో పంట పాడవుతుందన్నారు.

నేడు కంటి వైద్యశిబిరం

వీపనగండ్ల: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉచితకంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రమేష్‌రెడ్డి తెలిపారు. జిల్లాకేంద్రం శ్రీసాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉదయం 8గం.ల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు వైద్యశిబిరం నిర్వహిస్తామని తెలిపారు.

పంటకోత ప్రయోగం

కొత్తకోట రూరల్: మండలంలోని సత్యహళ్లి గ్రామశివారులో కందిపంట, వరిపంట ఎంపిక చేయడంతో పాటు అమడబాకుల గ్రామంలో వేరుశనగ పంటల దిగుబడి అంచనా వేసినట్లు ఏఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. వరిపంట కోత, కంది, వేరుశనగ కోత ప్రయోగం ద్వారా గ్రామంలోని సగటు దిగుబడి అంచనా వేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఎస్‌ఓ అబ్బాస్ పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ సాధించుకోవాలి

వనపర్తి విద్యావిభాగం: బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించుకునేందుకు ఈ నెల 18న జరగనున్న బంద్‌ను విజయవంతం చేయాలని అఖిలపక్ష ఐక్య వేదిక, బీసీ ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఆర్టీసీ డిపో మేనేజర్, తదితర సంస్థలకు నాయకులు బంద్‌కు సహకరించాలని కోరారు. సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కోసం బారులు

పాన్‌గల్: నూనెగింజల ఉత్పత్తిని పెంచే భాగంలో అందిస్తున్న వందశాతం సబ్సిడీ వేరుశనగ విత్తనాల కోసం బుధవారం పెద్దసంఖ్యలో రైతువేదికకు చేరుకున్నారు. మొత్తం 1,200 క్వింటాళ్ళ వేరుశనగ విత్తనాలు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

టీకాల పంపిణీ

వనపర్తి రూరల్: మండలంలోని పెద్దగూడెం గ్రామంలో ఎఫ్ఎమ్‌డీ (కాల్ల,నోటి వ్యాధి) టీకా శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎఫ్ఎమ్‌డీ వ్యాధి నివారణకు టీకా కీలకమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కన్నా, స్టాఫ్ గణేష్, వంశీక్రిష్ణ, చారి, హరీష్, రోజా, పాలఉత్పత్తి దారులు, రైతులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సహకరించండి

మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

ఆత్మకూర్: డబుల్‌బెడ్రూం ఇళ్ల కోసం పదేళ్లపాటు లబ్ధిదారులు ఎదురు చూశారని సీఎం రేవంత్‌రెడ్డి అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారని, నిర్మాణాల కోసం అధికారులు సహకరించాలని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డులో ఇందిరమ్మ ఇళ్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అమరచింత, ఆత్మకూర్ మండలాల్లో మొదటివిడతలో 700 ఇళ్లు మంజూరయ్యాయని, నిర్మాణాలకు ఇసుక కొరత ఏర్పడడం బాధకరమని ఆసహనం వ్యక్తం చేశారు. అధికారులు కొర్రీలు పెడుతూ లబ్ధిదారులకు ఇబ్బందులకు గురిచేయడం సబబు కాదని హితవు పలికారు. ఈ విషయమై కలెక్టర్ ఆదర్శ్ సురభితో ఫోన్లో మాట్లాడుతూ ఇసుక అనుమతుల విషయంలో లబ్ధిదారలుకు సహకరించేవిధంగా రెవిన్యూ, పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఆత్మకూర్‌లో 50 పడకల ఆసుపత్రికి రూ. 25 కోట్లు మంజూరయ్యాని, అలాగే జూరాల వద్ద కృష్ణానదీపై బ్రిడ్జి నిర్మాణంకోసం రూ.123 కోట్లు నిధులు మంజూరయ్యాయని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా శంకుస్తాపన చేయిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర గీతకార్మిక చైర్మన్ కేషం నాగరాజుగౌడ్, మార్కెట్ చైర్మన్ రహ్మతుల్లా, తహసీల్దార్ చాంద్ పాష, ఎంపీడీఓ శ్రీపాద్, కమిషనర్ శశిధర్, ఏపీఎం పారిజాతమ్మ, విండోఅధ్యక్షుడు కృష్ణమూర్తి, నాయకులు అయూబ్‌ఖాన్, గంగాధర్‌గౌడ్, పరమేష్, తులసిరాజ్, నల్గొండశ్రీను, ఉన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి: విద్యాశాఖ అధికారులు విధి నిర్వహణలో నిబద్ధతతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని లేదంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఆదర్శ్ సురభి హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంఈఓలు, క్లస్టర్ హెడ్మాస్టర్ల పాఠశాలల సందర్శన నివేదికను తనిఖీ చేసిన కలెక్టర్, ఈ నెలలో ఇప్పటివరకు ఒక్క పాఠశాల కూడా సందర్శించని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో డీఈఓ అబ్దుల్‌ఘని, ఎంఈఓలు, క్లస్టర్ హెడ్మాస్టర్లు తదితరులు ఉన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

వనపర్తి: విద్యార్థులు గణితంపై శ్రద్ధ వహించాలని పదో తరగతి ఫలితాల్లో వందశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి అన్నారు. బుధవారం హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశమై 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన గణిత పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే జిల్లా కేంద్రంలోని హరిజన వాడకు చెందిన పలువురు ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గ్రూప్ 1 పరీక్ష లో డీఎస్పీగా ఎంపికైన గోర్ల సుమశ్రీ, ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఎం.దివ్య, నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించిన జి.ఉదీప్‌లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ అబ్దుల్ ఘని, గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి

అమరచింత: ఎన్నికల్లో ప్రజలకు లేనిపోని హామీల పేరిట నమ్మబలికి వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డి అన్నారు. నందిమళ్ళ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ దామోదర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ మేరకు వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను నేటికీ అమలు చేయలేకపోతున్నదన్నారు. నియోజకవర్గంలో సమస్యలను గాలికి వదిలిన మంత్రి వాకిటి శ్రీహరి కేవలం గొప్పలకు మాత్రమే ప్రకటనలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మంగలావణ్య, నారాయణ, ఎస్ వెంకటేశ్వర్లు, మల్లారెడ్డి, వినోద్, భాస్కర్, భీంరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, భరత్, ఆనంద్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డి

బకాయి వేతనాలు చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

వనపర్తి రూరల్: ఆత్మకూరు ప్రాజెక్టు పరిధిలో ఆయాలకు ఐదు నెలలుగా ఉన్న పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఐసీడీఎస్ సూపరింటెండెంట్ అరుంధతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ.. మదనాపురం, కొత్తకోట, అమడబాకుల అంగన్‌వాడీ కేంద్రాల్లో 2021 జూలై 29న ఆయాలను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో రామేశ్వరి, శిరీషా, గాయత్రి, అరుణ, మనిషా తదితరులు పాల్గొన్నారు.

చట్టాలు.. రక్షణ కవచాలు

వనపర్తి టౌన్: విద్యార్థులు చదువుతో పాటుగా పాఠశాలలో ఉపాధ్యాయులు చట్టాలపై అవగాహన కల్పించడం ద్వారా బాలబాలికలకు రక్షణ కవచాలుగా దోహదపడతాయని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.కృష్ణయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి.రజని ఆదేశానుసారం బుధవారం జిల్లా కేంద్రంలో బండార్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో చట్టాలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. బడిఈడు పిల్లలతో పనులు చేయించుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. బాలలకు ప్రభుత్వం కల్పించే సంక్షేమ, ఇతరత్ర చట్టాల ప్రయోజనాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు.

చేయూత ఆశ్రమం తనిఖీ

వనపర్తి చిట్యాల రోడ్డు శివారులోని చేయూత ఆశ్రమం సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ,సెక్రటరీ వి.రజని సందర్శించారు. చిన్నారులతో ముచ్చటించారు. ఆశ్రమంలో ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలన్నారు.



మాట్లాడుతున్న కృష్ణయ్య

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



వనపర్తిలో కలాం చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



కొత్తకోటలో అబ్దుల్‌కలాం జయంతిలో పాల్గొన్న నాయకులు

వనపర్తి రూరల్: భారతీయ భారతదేశపు మిస్సైల్ మ్యాన్‌గా అబ్దుల్‌కలాం పేరు గాంచారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గుర్తుచేశారు. కలాం జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కలాం చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చందర్ పాల్గొన్నారు.

కొత్తకోట: భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన శాస్త్రజ్ఞుడు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పట్టణంలో కొత్తకోట చౌరస్తాలో బీసీకులసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రాములుయాదవ్ మాట్లాడారు. కార్యక్రమంలో రామ్మోహన్‌రెడ్డి, కురుమూర్తి, ఫిరోజ్, లతీఫ్, రంగస్వామి, సాజిత్, శ్యామ్, జగ్గన్న, గఫార్, మజీద్, వికాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిటౌన్: అబ్దుల్‌కలాం దేశానికి చేసిన సేవలు మరువలేనివని మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజామ్‌ప్రకాశ్ అన్నారు. బుధవారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో కలాం జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గిరిరాజాచారి, దేవన్న నాయుడు, బాలస్వామి నాయుడు పాల్గొన్నారు.